
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 25-5-2025 పేజీలు : 8

**కరీంనగర్ :**
విద్యుత్ శాఖకు ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు గుదిబండగా మారాయి. స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ శాఖల్లో సైతం పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోయాయి. జిల్లాలో వివిధ సంస్థలు, ప్రభుత్వ శాఖలు ఎన్పీడీసీఎల్‌కు 3,599 కోట్ల 97 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉన్నది. ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల బకాయిలు 3,460 కోట్ల 75 లక్షల 60 వేలు ఉండగా మిగతా శాఖలు కలిపి 139.21 కోట్ల రూపాయలు ఉన్నాయి. మున్సిపల్ శాఖ 86.16 కోట్లు, పంచాయతీరాజ్‌శాఖ 39.94 కోట్లు బకాయిలుగా చెల్లించాల్సి ఉంది. నెల వారీగా చెల్లించే విధానం లేకపో వడంతో ప్రభుత్వ శాఖల బకాయిలు పేరుకుపోతున్నాయి. బకాయిలను దశలవారీగా చెల్లించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను కోరుతున్నామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, వాటి పరిధిలోని ఇతర వినియోగాల నిమిత్తం నెలనెలా వచ్చే బిల్లులకు పొంతన లేకుండా చెల్లింపులుంటున్నాయని, దీంతో ప్రతి నెలా పెండింగ్ బకాయిలు ఉంటాయని, అవి పేరుకుపోయి సంస్థకు భారంగా మారాయని విద్యుత్ అధికారులు పేర్కొంటున్నారు.

# బకాయిల ఊబిలో విద్యుత్ శాఖ



- ప్రభుత్వరంగ సంస్థల బకాయిలు రూ.3,599.97 కోట్లు - ఇరిగేషన్, మిషన్ భగీరథ రూ. 3,460.75 కోట్లు - మున్సిపల్ శాఖ రూ. 86.16 కోట్ల బాకీ - పంచాయతీరాజ్ శాఖ రూ. 39.94 కోట్లు

## రోడ్డుకు అడ్డుగా ఉన్న భవనం కూల్చివేత



**కోల్‌సిటీ, మే 24:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయకాలనీ ప్రధాన రహ దారిపై ఉన్న ఓ భవనం చూస్తుండగానే శనివారం ఒక్కసారిగా కుప్పకూలింది. భవన శిథిలాలు ఎక్స్ కావేటర్‌పై పడడంతో ఆపరేటర్ క్షేమంగా బయట పడ్డాడు. దీంతో పెనుప్రమాదం తప్పింది. రామ గుండం నగరపాలక సంస్థ పరిధిలోని మార్కండే యకాలనీ రాజేష్ థియేటర్-అడ్డగుంటపల్లి 60 అడుగుల రహదారిలోని భవనాన్ని తొలగించా ల్సిందిగా గతంలో పలుమార్లు కార్పొరేషన్ యజమా నిని కోరింది. ఈ భవనం కొన్నేళ్లుగా ఖాళీగా ఉండడం, వర్షానికి స్లాబుల లీకేజీలతో శిథిలావస్థకు చేరింది. కార్పొరేషన్ ఇంజనీర్లు భవనం శిథిలావస్థకు చేరిందని, వర్షాకాలంలో ప్రమాదకరంగా మారుతు దంటూ కమిషనర్‌కు నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక ఆధారంగా అత్యవసర పరిస్థితుల్లో భవనాన్ని కూల్చి వేసినట్టు కార్పొరేషన్ యంత్రాంగం పేర్కొంటుంది. శనివారం ఉదయం భవనం కూల్చివేసేందుకు కార్పొ రేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం ఎక్స్‌కావేటర్‌ను తీసుకువచ్చింది. రాజేష్ థియేటర్ వైపు ఉన్న భవ నం భాగాన్ని కూల్చివేస్తుండగా భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. రెండు అంతస్థుల భవనం ఒకేసారి కూలిపోవడంతో శిథిలాలు ఎక్స్‌కా వేటర్‌పై పడ్డాయి. ఆపరేటర్ క్షేమంగా బయటగా పడగా వాహనం బో ల్తా పడింది. ఒకేసారి భవనం కూలిపోవడంతో స్థాని కులు భయాందోళనకు గుర య్యారు. జనం పరు గులు పెట్టారు. పెద్ద ఎత్తున దుమ్ము వ్యాపించింది.

### సొంతిల్లు పేదవారి

## ఆత్మగౌరవ ప్రతీక

**కోనరావుపేట, మే 24:**
పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరా వుపేటలో మండల కేంద్రంలో శనివారం రెండో విడత లో 561 ఇందిరమ్మ ఇళ్ల మంజూరి ఉత్తర్వులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేర కు ఇంటిస్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇంది రమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలి పారు. వేములవాడ నియోజకవర్గంలో 3500 ఇందిర మ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొం దాలన్నారు. 561 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న సివిల్ జీఎంకు ఘన సన్మానం

**రామగిరి, మే 24 (ప్రజాజ్యోతి):** ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి సంస్థ కార్పొరేట్ సివిల్ విభాగం జనరల్ మేనేజర్ తిరుకోటి సూర్యనారాయణకు శనివారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం. కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఆర్జీ-3, ఏపీఏ జీఎం కొలిపాక.నాగేశ్వరరావు, వివిధ గనుల విభాగాధిపతులు పాల్గొని ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు %-% తిరుకోటి సూర్యనారాయణ సంస్థలో గత 36 ఏళ్లుగా విధేయత, అంకితభావంతో పనిచేస్తూ అనేక విభాగాల్లో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. సివిల్ విభాగంలో చేపట్టిన సంస్కరణలు, ఆయన నాయకత్వం లో పూర్తయిన ప్రాజెక్టులు సంస్థ అభివృద్ధికి తోడ్పడినవని వారు పేర్కొన్నారు. ఆయన ఉద్యోగ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో




గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి. శేఖరబాబు, కె.యాదయ్య, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, సివిల్ ఏజీఎం పి. నాగేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ ఎం. రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, విభాగాధిపతులు పి. రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, జనార్ధన రెడ్డి, పి.డి. సుధాకర్, చంద్రశేఖర్, రామారావు, రమేష్, గుర్రం శ్రీహరి, ఐలయ్య, రాజేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు.

# యూనియన్ నాయకుల సమక్షంలో కంట్రిబ్యూషన్ చెక్కు పంపిణీ

**రామగిరి, మే 24 (ప్రజాజ్యోతి):** ఆర్.జి-3 ఏరియా ఓసిపి-2లో ఇపి ఆపరేటర్‌గా పనిచేసిన దాయిక శ్రీనివాస్ ఇటీవల అకాల మరణం చెందగా, ఆయన కుటుంబానికి సింగరేణి కార్మికుల నుంచి వసూలు చేసిన రూ.1 లక్షల కంట్రిబ్యూషన్ చెక్కును కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ కె.వి. రామారావు, ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ వెంకటస్వామి, వెల్ఫేర్ ఆఫీసర్లు మురళి, ప్రీతి, జూనియర్ అసిస్టెంట్ ప్రణీత పాల్గొన్నారు.




# శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ఆకట్టుకుంటున్న యాగశాల

**గోశాలతో పాటు యాగశాలను 11లక్షలతో అద్భుతంగా నిర్మాణం...**

**చిట్టుమల్ల సుజాత విశ్వనాథం గుప్తాను అభినందిస్తున్న భక్తులు..**

**ఆలయానికి అందం తెచ్చిన యాగశాల...**



**చిగురుమామిడి మే 24(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి స్వయంభు శ్రీపొంబండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రముఖ వ్యాపారవేత్త చిట్టుమల్ల సుజాత విశ్వనాథన్ గుప్తా కుటుంబ సభ్యులు దాదాపు 11లక్షల రూపాయలతో ఆలయంలో యాగశాలతో పాటు గోశాలను నిర్మించారు.ఎక్కడ లేని విధంగా అత్యంత అద్భుతంగా,సర్వంగ సుందరంగా ఈ యాగశాలను 5లక్షలతో చిట్టుమల్ల సుజాత విశ్వనాథం గుప్తలు నిర్మించారు.గోవుల సంరక్షణ,గోసేవలో భాగంగా ఆలయ ఆవరణంలో దాదాపు 6లక్షల రూపాయలతో గోశాలను సైతం నిర్మించారు.ఆలయంలో ప్రతి రోజు హోమాలు నిర్వహించాలంటే భక్తులు గతంలో చాలా ఇబ్బందులు పడేవారు.ఈ యాగశాల నిర్మాణంతో భక్తుల ఇబ్బందులు తొలిగిపోయాయి.ఇటీవల జరిగిన ఆలయ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలకు వచ్చిన భక్తులను ఈ యాగశాల ఎంతగానో ఆకట్టుకుంది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి యాగశాల ఎంతో అందం ఇస్తుందని భక్తులు తెలిపారు.యాగశాల,గోశాల నిర్మించిన చిట్టు మల్ల సుజాత విశ్వనాథం గుప్తా కుటుంబ సభ్యులైన చిట్టుమల్ల అరవింద్ నిషా,చిట్టుమల్ల అమర్ నాథ్ నర్మద, చిట్టుమల్ల అనిష్ కుమార్ ప్రియాంక,కూతురు అల్లుడు బూరుగు అవంతి శ్రీనివాస్ లకు శ్రీఆంజనేయ స్వామి భక్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఆలయ అభివృద్ధిలో భాగస్వాములై ఆలయానికి మరింత అందం చేకూర్చే విధంగా యాగశాలను, గోశాలను నిర్మించిన చిట్టుమల్ల సుజాత విశ్వనాథన్ గుప్తలకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఆలయ అభివృద్ధికి ధన రూపేనా,వాస్తు రూపేనా భక్తులు సహకరిస్తే చాలా అభివృద్ధి జరిగే అవకాశం ఉందని,మరో కొండగట్టుగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు.



# పరామర్శ



**కొనరావుపేట: మే.24(ప్రజా జ్యోతి):** మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి రాము కుమార్తె నక్షత్ర అలాగే, కర్నాల రాములు మృతుల కుటుంబాలను కలిసి పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు ఇందులో కోనరావుపేట బిజెపి మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ సీనియర్ నాయకులు ఎక్కల్ దేవి కొమురయ్య, బైరగొని సురేష్. బరకం రమేష్.బూత్ అధ్యక్షులు సురభి సురేష్.గుంటి పర్వరములు. మల్లవేని విజయ్. కర్నాల కృష్ణస్వామి. బైరగొని శ్రీనివాస్.మస్నం ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల్లో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యతనివ్వాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, మే 24, (ప్రజాజ్యోతి):** రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ఈ సాగులో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై "బంగారు రైతు" అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్ లోని కె.ఎస్.ఎల్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్లో వరి వేస్తే మరో సీజన్లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీని బిందు సేద్యం కోసం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3000 ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులు లాభాలను ఆర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా సంస్థ సీఈవో సిద్ధాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్ పాల్గొన్నారు.



# నూతన తాసిల్దారును సన్మానించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



**సుల్తానాబాద్ మే 24 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ నూతన తహసిల్దార్ పదవి బాధ్యతలు స్వీకరించిన ఎండి బషిరుద్దీన్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేల అందజేసి శాలువాతో సన్మానించిన ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు అవునూరి సతీష్ జిల్లా నాయకులు ఏదుల శంకరయ్య మండల నాయకులు ఆషాడపు విక్రమ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు

**టిఆర్ఎస్ పార్టీలో బయటపడుతున్న అంతర్గత విభేదాలు...**

**మీడియా సమావేశంలో యూత్ కాంగ్రెస్ నేతలు...**

**జమ్మికుంట, మే24( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రజలను 10 సంవత్సరాలు మోసం చేసి అక్రమంగా కోట్ల రూపాయలను సంపాదించిన కేసీఆర్ కు రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్పి కెసిఆర్ ను ఫామ్ హౌస్ కి పంపించారని హుజూరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నల శ్రీకాంత్ తెలిపారు.. టిఆర్ఎస్ పార్టీలో తిరుగుబాటు మొదలైందని పార్టీ అధినేత కేసిఆర్ కూతురు కవిత స్వయంగా కేసీఆర్ కు పలు ప్రశ్నలు సంధిస్తూ లేఖ రాయడం రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు..కెసిఆర్ మీద నమ్మకం లేక రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిర్ణయించుకొని భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించి టిఆర్ఎస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పారని వారు తెలిపారు. కెసిఆర్ సొంత కూతురు కల్వకుంట్ల కవిత కెసిఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని ఆ వారిని దూరం పెడితే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని బహిరంగంగా తండ్రికి ఉత్తరం రాయడం టీఆర్ఎస్ నాయకుల్లో భయం పుచ్చుకున్నదని వారు అన్నారు. సొంత పార్టీని చక్కదిద్దుకోలేని కెసిఆర్ రేవంత్ రెడ్డి పరిపాలన పై దుష్ప్రచారం చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని వారు ఎద్దేవ చేశారు. అమెరికా నుండి హైదరాబాద్ కు చేరుకున్న కల్వకుంట్ల కవిత తండ్రికి తానే ఉత్తరం రాసానని బహిరంగంగా చెప్పడంతో టిఆర్ఎస్



నేతల్లో అలజడి మొదలైందని సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న టిఆర్ఎస్ నేతలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ఉండాలని లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నల శ్రీకాంత్, నియోజకవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, యువజన కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, జమ్మికుంట పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బిసాడి వంశీ, జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, అకినపల్లి శ్యామ్ పాల్గొన్నారు..

## దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేయాలి

**- దళిత బంధు సాధన నాయకులు కొలుగూరి నరేష్**



**హుజూరాబాద్, మే 24, ప్రజా జ్యోతి :**పెండింగ్ లో దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే మంజూరు చేయాలని దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపై చిన్నచూపు చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేయకుండా దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో దళితులను మభ్య పెట్టేందుకు దళిత బంధు నిధులు విడుదల చేస్తున్నట్లు జీవో విడుదల చేసినప్పటికీ ఆ వెంటనే ఎన్నికల కోడ్ ఉందని నిలిపివేశారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిపోయి నెలలు గడుస్తున్నప్పటికీ దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందని అన్నారు. బేషరతుగా దళిత బంధు నిధులను విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు శనిగరపు రవీందర్, సరిత, సౌజన్య, కోమల, సమ్మక్క, రాజేష్, వంశీ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మే-24:** గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు(రేపు) ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు పెద్దపల్లి జిల్లాలో 90 మంది అభ్యర్థులు హాజరవుతారని, పెద్ద కాల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో ప్రశ్నా పత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ అనుమతి లేదని అన్నారు . పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి కన్వీనర్ జేఎన్టీయూ కు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు గంట మోగాలని , పరీక్ష కేంద్రాల పరిసరాల్లో న జిరాక్స్ షాపులను మూసివేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**- పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్, రాఘవ పూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 24:** పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, రాఘవ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 13 వేల 500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 3 వేల 500 క్వింటాళ్ళు సైతం నాణ్యత ప్రమాణాలు రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సెంటర్ ఇంచార్జి కు సూచించారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గన్ని బ్యాగులు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రాఘవ పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు హమాలీలను ఏర్పాటు చేసి పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ 3 నుంచి 4 రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సమతా సైనికులు

**మంచిర్యాల(ప్రజాజ్యోతి),, మే 24:** మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం నందులపల్లి కి చెందిన పీహెచ్డీ స్కాలర్స్ డాక్టర్ శివ - వరలక్ష్మి లకు శనివారం మంచిర్యాల జిల్లాలోని బీమా గార్డెన్ లో వివాహ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరై నూతన దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో,పిల్లాపాపలతో,సుఖసంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ముందుకు సాగుతూ దంపతులిద్దరూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్, గూడూరు లవన్ కుమార్, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 125 మంది ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జేఎన్టీయూ మంథని లో శిక్షణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మే 26న 125 మంది ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల నిజ నిరూపణ పత్రాల తనిఖీ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), , మే-24:**
పెద్దపెల్లి జిల్లాలో మొదటి విడత కింద 125 మంది ప్రైవేటు లైసెన్స్ సర్వేయర్లకు జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 224 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని ఉన్నారని, మొదటి విడతగా 125 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు మే 26 సోమవారం నాడు ఉదయం 10 గంటలకు తమ యొక్క నిజ నిరూపణ పత్రాలను తనిఖీ



చేయుటకు జేఎన్టీయూ ఇంజనీరింగ్ మంథని కళాశాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ భారత సైన్య ధైర్యానికి తిరుగులేని శక్తికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం

**-మన జవాన్లు సరిహద్దుల్లో ప్రాణాలను ప్రాణంగా పెడితేనే మనం ప్రశాంతంగా ఉన్నాం**

**-ఇది తాత్కాలిక విరామ గర్జన కాదు, ఉగ్రవాదుల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే ప్రళయ గర్జన**

**-భారత సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి, వారికి శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నాం**

**-చొప్పదండి తిరంగా యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చొప్పదండి, మే 24 (ప్రజా జ్యోతి)::**
ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం ధైర్యానికి, వారి తిరుగులేని శక్తికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, 140 కోట్ల భారతీయులకుగర్వకారణమని, సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని, వారికి శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఇచ్చిన తిరంగా యాత్ర పిలుపు మేరకు శనివారం రోజున చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో తిరంగా యాత్ర ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ అనంతరం భారత్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందన్నారు. దాయాది దేశానికి, ఉగ్రవాదులకు ఇది తాత్కాలిక విరామ గర్జన కాదు, వారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే ప్రళయ గర్జన లాంటిదన్నారు. భారత సైనికులు తమ ఉగ్రరూపంతో పాకిస్తాన్ ముష్కరులగుండెల్లో బీభత్సాన్నిసృష్టించిందన్నారు. పిరికిపంద శత్రువులు సరిహద్దులు దాటి చేసిన దుర్మార్గానికి ప్రతిగా, మన జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉగ్రవాదుల గుండెల్లో భీకరమైన ప్రకంపనలు సృష్టించిందన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మీడియా సమావేశంలో ఉద్వేగంతో చేసిన ప్రకటన ప్రతిభారతీయుడి నరాల్లో విద్యుత్తులాప్రవహించిందన్నారు. మేము శాంతినిఆరాధిస్తాం. కానీ, మా సహనాన్ని బలహీనతగా భావిస్తే, అది వారి జీవితాల్లో చేసిన అతి పెద్ద పొరపాటు అవుతుంది! మా దేశం జోలికి వస్తే, వారి ఉనికిని ఈ భూమిపై లేకుండా చేస్తాం! మా జవాన్ల కళ్లల్లో ప్రతీకార జ్వాలలు రగులుతున్నాయి, వారి చేతులు శత్రువుల రక్తంతో తడవడానికి సిద్ధంగా ఉన్నాయి!" అని ఆయన చేసిన హెచ్చరిక యావత్ దేశానికి ఒక యుద్ధ నినాదంలా వినిపించిందన్నారు. పెద్దన్న పాత్ర పోషిస్తూ బెదిరింపులకు పాల్పడే వారికి, ఇది మర్యాదపూర్వక సూచన కాదు, హెచ్చరిక! మీ గౌరవాన్ని మీరే కాపాడుకోండి, లేదంటే మా సింహాల గర్జన మీ అహంకారాన్ని బూడిద చేస్తుంది అని వ్యూహాత్మకంగా చెప్పారనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన దారుణ దాడి ఇంకా మన మదిలో మెదులుతుండగానే, భారత సైన్యం తన భీకరమైన ప్రతీకారంతో ఉగ్రవాదుల గుండెల్లో రైళు పరిగెత్తించిందని , ఉగ్రముకల స్థావరాలు, ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా "ఆపరేషన్ సింధూర్"తో వేట మొదలుపెట్టి విజయం సాధించిందన్నారు. భారత సైన్యం తన ఖచ్చితమైన దాడులతో జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ యొక్క ఉగ్రవాద సామ్రాజ్యానికి పునాదులు కదిలించడం చారిత్రక విషయమన్నారు."ఆపరేషన్ సింధూర్"తో భారత సైన్యం 9 ఉగ్రవాదుల స్థావరాలను భూస్థాపితం చేసిందన్నారు. నాడు వరల్డ్ ట్రేడ్ సెంటర్ పై దాడి చేసి వేలాదిమంది మృత్యువాత పడ్డ అగ్ర రాజ్యం అమెరికా ఆ ఘటన కారమైన ఉగ్రవాది ఉసామా బిన్ లాడెన్ ను అంతం చేయడానికి పదేళ్లు పట్టిందనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఫహల్గాలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోతే,భారతదేశ కేవలం 15 రోజుల్లో ఉగ్రవాదులనుతుద ముట్టించిందన్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన త్రివిధళాలకు వందనాలు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణా రెడ్డి, జిల్లా కోశాధికారి వైద రామానుజం, ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, మండల అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మొగిలి మహేష్, నాయకులు మంచికట్ల మల్లేష్, బత్తిని ప్రశాంత్, పట్టణంలోని వివిధ యువజన సంఘాల సభ్యులు, వాకర్స్ క్లబ్ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గోన్నారు.



# ఘనంగా టిపిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, మే24( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి లోని స్పందన అనాధాశ్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు వావిలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కార్యకర్త నుండి మొదలైన తన రాజకీయ ప్రస్థానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా, యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీకి గొప్పగా సేవలందించినందుకు గాను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా శాసనమండలి సభ్యునిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు ఏదో ఒక రోజు గొప్పగా అవకాశం వస్తదనడానికి ఉదాహరణ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిలువేరి రాజమౌళి, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందాని తూర్పాటి రాజు సోమిడి అభిలాష్ తూర్పాటి జస్వంత్ వానరాశి ఆకాష్ పాల్గొన్నారు.

# దళిత బంధు సాధన సమితి నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదు



**జమ్మికుంట, మే24( ప్రజాజ్యోతి):**
హుజురాబాద్ నియోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు కోసం ఉద్యమం చేస్తున్న దళిత బంధు సాధన సమితి నాయకులను అరెస్టు చేయడం సరైంది కాదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ అన్నారు.. హుజురాబాద్ లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు నిధులు రెండవ విడత నిధులు విడుదల చేయకుండా పోరాటం చేస్తున్న దళిత బంధు సాధన సమితి సభ్యులను అరెస్టు చేయడం చేత వీరుద్దమని అన్నారు. దళితులకు విడుదల చేసిన నిధులను ప్రభుత్వం బ్యాంకులలోని ఫ్రీజింగ్ ఎత్తివేయకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. రెండో విడత దళిత బంధు నిధుల విడుదల కోసం 2023 వ సంవత్సరం ఎన్నికలలో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధం రెండో విడత ఫ్రీజింగ్ ఎత్తివేయకుండా కాలయాపన చేస్తూ దళితులను విస్మరిస్తున్నారని అన్నారు. దళిత బంధు రెండో విడత నిధులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జూన్ 2 వ తేదీ లోపు ఇవ్వాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు , ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి కదిరే రమేష్, నాయకులు రాచపల్లి సారయ్య, మైస చేరాలు, రవి పాల్గొన్నారు.

## వివేక్ కుటుంబాన్ని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

**ఐఎన్టియూసి నాయకులు**

**గోదావరిఖని , మే 24 (ప్రజాజ్యోతి)**




కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్న చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుటుంబాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఐ ఎన్ టి యూ సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్లు వడ్డేపల్లి దాస్ డిమాండ్ చేశారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో 4దశాబ్దాలు గా రాజకీయంగా చక్రం తిప్పినట్లు చెప్పుకుంటున్న గడ్డం కుటుంబం పార్టీ కార్యకర్తలతో పాటు దళితుల మధ్య విభేదాలు సృష్టిస్తూ నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.అజాత శత్రువు అయిన మంత్రి శ్రీధర్ బాబుపై లేనిపోని విమర్శలు చేయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ తీసుకున్న ఎస్ సి వర్గీకరణ నిర్ణయాన్ని స్వాగతించాల్సిన వివేక్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనడం బాధాకరం విచారం వ్యక్తం చేశారు.పార్టీ ప్రతిష్టకు ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న కాకా కుటుంబాన్ని వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.అనేక పార్టీలు మార్చిన గడ్డం కుటుంబంపై ప్రస్తుతం తమ పార్టీ కార్యకర్తలకే నమ్మకం లేకుండా పోయిందని,పెద్ద పారిశ్రామికవేత్త లుగా తమను తాము చెప్పుకునే గడ్డం కుటుంబం దేశవ్యాప్తంగా 12 తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నారని, ప్రాతినిధ్యం వహించిన పెద్దపల్లి పార్లమెంట్ లో ఒక్క పరిశ్రమను కూడా స్థాపించకపోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.పార్టీ బలోపేతం తో పాటు నియోజకవర్గ అభివృద్ధికి పాటుబడకుండా స్వప్రయోజనాల కోసమే పనిచేస్తు న్నారని విమర్శించారు.ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించి క్రమశిక్షణ చర్యలు తీసుకొని,కార్యకర్తల విశ్వాసాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు.విలేఖరుల ఈ సమావేశంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సదానందం,రిజినల్ జనరల్ సెక్రటరీ టైసన్ శ్రీనివాస్,డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ,మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య,నాయకులు లాగిశెట్టి ఆంజనేయులు, నయీం,వెంకటేశ్వర్లు,కంకణాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రైమరీ ఉపాధ్యాయులకు విద్యాబోధనపై ముగిసిన శిక్షణ

**విద్య ప్రమాణాల పై 5రోజుల శిక్షణ**

**మండల విద్యాధికారి రాములు**

**ఇల్లందకుంట,మే24( ప్రజాజ్యోతి):**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రైమరీ ఉపాధ్యా యులకు మండల విద్యాధికారి కె రాములు ఆధ్వర్యంలో విద్యాబోధనపై 5 రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాములు మాట్లాడుతూ ఇల్లందకుంట మండలంలోని ఉపాధ్యా యులందరికి సామర్థ్య నిర్మాణ కార్యక్రమం పై మే20 నుండి మే24 వరకు 5 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ కృత్యాల ద్వారా తరగతి గదిలో ఉత్తమ బోధన ప్రక్రియలు కల్పించినప్పుడు పిల్లలు త్వరగా నేర్చు కుంటారని అన్నారు. శిక్షణా కేంద్రంలో ఆర్పీలు చెప్పిన ప్రతి విషయాన్ని చక్కగా విని, వాటిని పాఠశాలల్లో అమలు చేయాలని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కోరారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు సంపతి,కుమారస్వామి, ప్రకాశ్, శ్రీనివాస్ రెడ్డి, రాములు,రాజు, ఆనందం, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**షీ టీమ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీలత**

**కరీంనగర్ క్రైం,మే 24 ,ప్రజాజ్యోతి:**




మొబైల్ ఫోన్లు,సోషల్ మీడియాను విద్యార్థులు అవసరం మేరకే వినియోగించాలని,వాటి పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ షీ టీమ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీలత సూచించారు.శనివారం కరీంనగర్ సింగపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి షీ టీమ్ ఇన్స్పెక్టర్ శ్రీలత హాజరై మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాల గురించి అమ్మాయిలు తమ ఫోటోలను నమ్మి ఎవరికీ పంపవద్దని,అలా పంపిన ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు.అటువంటి పరిస్థితుల్లో భయపడకుండా ధైర్యంగా షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.షీ టీమ్‌లో ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె హామీ ఇచ్చారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే షీ టీమ్‌ను సంప్రదించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్య బోధనలో మండలాన్ని జిల్లాలో ఆదర్శంగా నిలపాలి

**మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 24**

విద్యా బోధనలో పెద్దపల్లి జిల్లాలో మండలాన్ని ఆదర్శంగా నిలిపి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలని మండల విద్యాధికారి సిరిమల మహేష్ ఉపాధ్యాయులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ఎం ఆర్ సి భవన్ లో శనివారం రోజున ఉపాధ్యాయుల ఐదు రోజులు ముగింపు శిక్షణ శిబిరంలో ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జిల్లా రిసోర్స్ పర్సన్ ఊషన్నపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మండల రిసోర్స్ పర్సన్ లు గుంటి వేణుగోపాల్ కుసుమ దేవేందర్ పి సదయ్య స్వప్న గుండా మల్లికార్జున్ అంబాల భానుచందర్ బండారి కుమార్ బి రాజేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 24:**



తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జెండా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ సురేష్ గౌడ్ తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గౌడ్, బూతగడ్డ సంపత్, బండారి సునీల్ గౌడ్, ఫయాజ్, జయప్రకాష్, రేగుంట సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు...

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల మే 24 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఏ ఆర్ అక్బర్ శ్రీరాముల అమరేందర్ చిటిమెల్లి రంజిత్ గుప్తా నేమూరి భూమయ్య ఎంబేరి నాగభూషణ్ పెండెం రమేష్ చిట్యాల లక్ష్మీనారాయణ చేపూరి కృష్ణారెడ్డి పడాల లచ్చన్న డాక్టర్ రమేష్ ముల్క ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లు బేకరీలు, దాబాలలో తనిఖీలు.. జరిమానాలు

**- ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు తప్పవు - కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఎ. మారుతి ప్రసాద్**

**కోరుట్ల మే 24 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు మరియు దాబాలలో నిల్వ ఉంచిన పదార్థాలు మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు ఈరోజు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు మరియు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ మరియు నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 10,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది.మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు




అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ మరియు బాలే అశోక్ లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది , హేమంత్ మరియు జవాన్ రమేష్ మరియు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**జగిత్యాల టౌన్, మే 24,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు అనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ క్రమశిక్షణకు మారు పేరు మహేశ్ కుమార్ గౌడ్.మహేష్ కుమార్ గౌడ్ తో సుదీర్ఘ అనుబంధం ఉంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, ఎన్ఎస్ యూ ఐ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారు.అసెంబ్లీ ఎన్నికల్లో అందర్నీ సమన్వయం చేసి, రేవంత్ రెడ్డి కి అండగా నిల్చి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.మహేష్ కుమార్ సేవలను అధిష్టానం గుర్తించింది.గత ప్రభుత్వ పథకాలకు తోడు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500 లకే సిలిండర్ అందజేస్తోంది. ఎన్నికల ప్రణాళికలకు అమలు చేస్తున్నాం.దేశంలో రుణ మాఫీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు.రుణ మాఫీ చేయలేక బీఆర్ఎస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసింది.గత ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదు.రైతులకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది.సన్నరకాలకు



రూ.500బోనస్ అందిస్తున్నాం.నిరుపేదలందరి కడుపు నింపాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నూరుశాతం అర్హతకు అనుగుణంగా రేషన్ కార్డులు జారి చేస్తోంది.అన్ని రాజకీయ పార్టీల సమన్వయం తో బీ సి లకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపించారు.బీసీ రిజర్వేషన్ ల పెంపు లో మహేష్ కుమార్ గౌడ్ పాత్ర ఎనలేనిది.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విజయం సాధిస్తాం.మహేష్ కుమార్ గౌడ్ ను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.

## బయో మైనింగ్ ద్వారా ఎరువు తయారీ ప్రారంభం



**మెట్ పల్లి ప్రతి నిధి, మే 24,ప్రజా జ్యోతి:**
పట్టణం లోని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డంపింగ్ యార్డ్ లో బయోమేనింగ్ పనులను శని వారం పరిశీలించారు. కమిష నర్ మాట్లాడుతూ బయో మైనింగ్ వర్క్ని స్టార్ట్ చేయడం జరిగిందని తెలిపారు. వార్డుల లో ప్రజల నుండి సేకరించిన చెత్తతో బయో మైనింగ్ ద్వారా ఎరువు తయారు చేయడం జరుగుతుం దని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరా న్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, బయో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో జరుగుతున్న హింసకు
# సఖి అండగా నిలుస్తుంది

**సఖి కేంద్రం ఉద్యోగిని శారద, భాగ్యలక్ష్మి**

**జగిత్యాల, మే24,ప్రజాజ్యోతి**



లింగ సమానత్వం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులకు జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ హై స్కూల్ లో జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా సఖి సెంటర్ నిర్వహించారు., ప్రస్తుతం సమాజంలో స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న గృహహింస పనిచేసే చోట లైంగిక వేధింపులు హత్యాచారాలు, సఖి కేంద్రం వారు అందించే 5 రకాల సేవలను సఖి ఉద్యోగులు వారికి వివరించారు., టోల్ ఫ్రీ నెంబర్ 181, మహిళ హెల్ప్ లైన్, ఇంటర్నల్ కంప్లైంట్ బాక్స్ గురించి వారికి వివరించారు. .

## కర్నె రాజు మృతి మేర
# కులానికి తీరని లోటు

**మేరకుల సంఘం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) మే 24**



మేరకుల సంఘం రాష్ట్ర జేఏసీ నాయకులు కర్నే రాజు అకాల మృతి మేరకులస్తులకు తీరని లోటని పెద్దపల్లి జిల్లా మేరకులస్తుల జేఏసీ కన్వీనర్ గూడూరి లవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణ రాజు ఎంతో సేవా భావం కలిగిన వ్యక్తి అని, కరోనా విపత్కర సమయంలో మేరకులస్తులకు ఎంతోమందికి నిత్యవసర సరుకులు కూరగాయలు భోజనాలు మందులు పంపిణీ చేశారని గుర్తు చేశారు, అలాంటి వ్యక్తి ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కర్నే రాజు కుటుంబానికి మేరకులస్తుల తరఫున అన్ని విధాల అండగా ఉంటామని పేర్కొన్నారు. 11 దేన్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మేరకు కులస్తులు హాజరై కర్నె రాజుకు శ్రద్ధాంజలి ఘటించాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన సందీప్

**కోరుట్ల మే 24 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపల్ గా ఎన్. సందీప్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎఫ్.ఏ.సి ప్రిన్సిపల్గా ఎన్.సందీప్ నియామకం సందర్భంగా కళాశాలలో సాధికార సమావేశం నిర్వహించారు. కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ప్రిన్సిపల్ కు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్రిన్సిపాల్ సందీప్ ఆధ్వర్యంలో కళాశాల ఉన్నత స్థాయిలో ఉంటుందని అధ్యాపక బృందం, కళాశాల బృందం ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

**కోరుట్ల మే 24 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాధికారి రాము శనివారం సందర్శించారు. బోధనలో పిల్లలకు మెలుకువలు నేర్పి పాఠశాలలో ప్రవేశాలు పెంచాలని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని, సమాజ భాగస్వామ్యంతో జగిత్యాల జిల్లాను అన్ని విధాల ముందు ఉంచాలని ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, రిసోర్స్ పర్సన్లు అందె శివప్రసాద్, గంగుల రణధీర్, మాసం చిరంజీవి, కోసరి శేఖర్, అన్నం మహేష్, సిరిపురం శ్రీనివాస్, సిరిపురం రాజేష్, అంకం దామోదర్ సీఆర్పీలు గంగాధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**కోరుట్ల మే 24 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల మండలం ఏకీన్పూర్ గ్రామంలోని అయ్యప్ప సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ శనివారం సందర్శించారు. రిజిస్టర్స్, బిల్ బుక్స్, అండ్ స్టాక్ వివరాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఏడిఏ తిరుపతి, కోరుట్ల వ్యవసాయ అధికారి నాగమణి, మెటపల్లి వ్యవసాయ అధికారి దీపికా, ఏఈవో నరేష్, డీలర్ పాల్గొన్నారు.

